



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

బుధవారం 10 డిసెంబర్ 2025


### ప్రచారానికి తెరపడింది...

# అసలైన పోరు మనీ మద్యం?

ఐదు గంటలకు ప్రచారం ముగిసినా రాత్రి వేళ అసలు సందడి
ఓటర్లను మెప్పించేందుకు విచ్చలవిడిగా డబ్బు, మద్యం పంపిణీ
చిన్న పంచాయతీ నుంచి పెద్ద పంచాయతీ వరకూ కోట్ల రూపాయల ఖర్చు
మౌలిక సదుపాయాల మాట పక్కనపెట్టి 'మనీ మద్యం' ఆధారంగా గెలుపోదామన్న అభ్యర్థులు
పారదర్శకతపై గ్రామాల్లో సందేహాలు ఎన్నికల నిర్వహణపై ప్రశ్నలు



**కొండాపూర్ మేజర్ న్యూస్**

స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల ప్రచారం నిన్న సాయంత్రం ఐదు గంటలతో అధికారికంగా ముగిసినా, అసలు సిసలైన ప్రచారం మాత్రం ఆ తరువాత మొదలైంది. ఓటర్లను ఆకర్షించేందుకు అభ్యర్థులు, మద్దతుదారులు విచ్చలవిడిగా డబ్బు, మద్యం పంపిణీకి తెగబడ్డారు. చిన్న గ్రామపంచాయతీ నుండి పెద్ద పంచాయతీల వరకూ ఈసారి ఖర్చులు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఒక్కో సర్పంచ్ అభ్యర్థి 20 లక్షల నుంచి రెండు కోట్ల వరకు ఖర్చు పెడుతున్నారనే సమాచారం గ్రామాల్లో చర్చనీయాంశంగా మారింది. వారంరోజులుగా గ్రామాల్లో మద్యం ఏరులై పారుతున్న పరిస్థితి నెలకొంది. అభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతుల హామీల కంటే

మిగతా 2 లో..

### నెరేడిగుంట లో ఇద్దరు 'రాజు'ల మధ్య పోటీ

రాజిరెడ్డి వైపే కాంగ్రెస్ నాయకుల మద్దతు
ఒగ్గు సాయిపై స్థానికేతరుడిగా ముద్ర



**అందోల్ మేజర్ న్యూస్:**

అందోలు మండలం నెరేడిగుంట గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డి, బలిజ సామాజిక వర్గానికి చెందిన రాజు పటేల్ (వైద్య నాథ్) లు పోటీ చేస్తున్నారు, బిఆర్ఎస్ పార్టీ మద్దతు ఒగ్గు సాయి పోటీ చేస్తున్నారు. సీనియర్ పార్టీ నాయకులంతా రాజిరెడ్డికి మద్దతునిస్తున్నారు. ఆయనకు ఎక్కువ మద్దతు

మిగతా 2 లో..

### విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నతంగా రాణించాలి

జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి**

విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నతంగా రాణించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు.మంగళవారం జోగిపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.



మిగతా 2 లో..

### ఎన్నికల ప్రక్రియలో పోలింగ్ అధికారుల పాత్ర

# అత్యంత కీలకమైనది

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి....**

ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమైనదని,పోలింగ్ విధులను ప్రిసైడింగ్ అధికారులు సమర్థంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు.మంగళవారం జోగిపేట ఎన్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండవ దశ పంచాయితీ ఎన్నికలకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులకు రెండవ విడత నిర్వహించిన శిక్షణ తరగతులను సందర్శించిన కలెక్టర్, ఈ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులకు సంబంధించి పలు సూచనలు చేసారు. పోలింగ్ ప్రక్రియలో పీ.ఓ లు క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. నిబంధనలు పక్కాగా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని, ఏ చిన్న

మిగతా 2 లో..

### ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు



8 లో..

# ప్రచారానికి తెరపడింది... అసలైన పోరు మనీ మద్యం?

(మొదటి పేజీ తరువాయి..)

'మనీ%-%మద్యం' ప్రభావమే గెలుపోటములను నిర్ణయిస్తుందని భావిస్తూ అభ్యర్థులు పోటాపోటీగా పంపిణీ కొనసాగిస్తున్నారు. దీనివల్ల ఎన్నికలు నిజంగా పారదర్శకంగా జరుగుతున్నాయా అనే సందేహం గ్రామాల్లో మరింతగా పెరుగుతోంది. 11న జరిగే పోలింగ్‌తో ఈ 'మనీ%-%మద్యం' ప్రభావం ఎంత మేర పనిచేస్తుందో అన్న ఆసక్తి కలిగిస్తోంది.

## ఎన్నికల ప్రక్రియలో పోలింగ్ అధికారుల పాత్ర

# అత్యంత కీలకమైనది



(మొదటి పేజీ తరువాయి..)

తప్పిదానికి తావివ్వకూడదని చెప్పారు. సమయ పాలనను పాటిస్తూ, సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. పోలింగ్ మెటీరియల్ ను జాగ్రత్తగా సరిచూసుకుని తీసుకోవాలన్నారు. చెక్ లిస్టుకు అనుగుణంగా బ్యాలెట్ పత్రాలు, ఇతర సామాగ్రి ఉందా లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ స్టేషన్ కు చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను ముందస్తుగా చక్కబెట్టుకోవాలని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. సీటింగ్ అరేంజ్ మెంట్, సీక్రెట్ ఓటింగ్ కంపార్ట్మెంట్ వంటి వాటిని నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఓటింగ్ విషయంలో గోప్యత నూటికి నూరు శాతం అమలు జరిగేలా చూడాలన్నారు. అనుమతి ఉన్న వారిని మాత్రమే పోలింగ్ కేంద్రాల లోపలికి అనుమతించాలన్నారు.ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్‌బుక్‌ను పీఓలు క్షుణ్ణంగా చదివి స్పష్టమైన అవగాహన ఏర్పరచు కోవాలని, పోలింగ్ విధుల సందర్భంగా అన్ని నిబంధనలను పక్కాగా అమలయ్యేలా చూడాలని కోరారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సాఫీగా జరిగి గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా పూర్తయ్యేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని, ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలిస్తూ కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని పీ.ఓలకు సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, ముందుగానే నివృత్తి చేసుకోవాలని చెప్పారుశిక్షణ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి పాండు,ప్రిసైడింగ్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా రెండవ దశలో జరగనున్న ఎన్నికలకు సంబంధించిన అందోల్, పుల్కల్,చౌటకూర్,రాయికోడ్, వట్ పల్లి, ఝరాసంగం. కోహిర్,మునిపల్లి,మొగడం పల్లి,జహీరాబాద్ మండలాల ప్రిసైడింగ్ అధికారులకు కూడా రెండవ విడత శిక్షణ కార్యక్రమం ఆయా మండల కేంద్రాలలో నిర్వహించారు.

## విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నతంగా రాణించాలి

(మొదటి పేజీ తరువాయి..)



ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులను, శుభ్రతను, విద్యార్థుల హాజరును, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు.కలెక్టర్ తరగతుల్లో చదువుతున్న విద్యార్థులతో ప్రత్యక్షంగా ముచ్చటిస్తూ సిలబస్ పూర్తయిందా, బోధన విధానం ఎలా ఉంది, పాఠాలు అర్థమవుతున్నాయా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరాతీశారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి చదువులో ముందుండాలని, ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను ప్రతిరోజూ పునశ్చరణ చేయాలని సూచించారు.ప్రధానోపాధ్యాయురాలిని మొత్తం విద్యార్థుల సంఖ్య, రోజువారీ హాజరు, బోధన , తరగతుల నిర్వహణకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రతిరోజూ విద్యార్థుల పూర్తి హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలనీ,సిలబస్‌ను నిర్ణీత సమయానికి పూర్తిచేసి, రివిజన్ క్లాసులను నిర్వహించాలన్నారు. విద్యార్థులను పరీక్షలకు అన్ని విధాల సిద్ధం చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజనల్ అధికారి పాండు, తహసిల్దార్ మధుకర్ రెడ్డి,ఇంచార్జ్ప్రధానోపాధ్యాయురాలు సుధ ,తదితరులు పాల్గొన్నారు.

## నెరేడిగుంట లో ఇద్దరు 'రాజు'ల మధ్య పోటీ

(మొదటి పేజీ తరువాయి..)

ఉన్నాయి. బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి సాయిని గ్రామస్తులు స్థానికేతరుడిగా చూస్తున్నారు. వాల్ పోస్టర్లు, వాహనాలతో హాల్ చల్ చేస్తున్నా ఓటర్లు మాత్రం విశ్వసించడం లేదని తెలుస్తుంది. 1900 ఓటర్లున్న ఈ గ్రామంలో బలిజ, రెడ్డి, గొల్ల, కురుమ, ముస్లీం ఓటర్లు ఎక్కువగా ఉన్నారు.ఆ ఓటర్లను ఆకర్షించేందుకు ఎవరికి వారు ప్రయత్నిస్తున్నారు. గ్రామంలో మద్యం, విందులు జోరుగా సాగుతున్నాయి. ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా పేరున్న రాజిరెడ్డికి మండల కాంగ్రెస్ అద్యక్షుడు శివరాజ్, మాజీ ఉప సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకుడు బాపురెడ్డిలు మద్దతును ఇస్తున్నారు. వైద్యనాథ్ కు ఏ ఎంసి ఛైర్మెన్ జగన్మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ చందులత లు మద్దతును ఇస్తున్నారు. ఒగ్గు సాయికి ఆ పార్టీ తరపున మద్దతు అంతంత మాత్రంగానే ఉంది. దీంతో రాజిరెడ్డి, వైద్యనాథ్ ల మధ్యనే పోటీ ఉండే అవకాశం ఉంది.

# గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారానికి తెరపడింది

**కొండాపూర్ మేజర్ న్యూస్**

స్థానిక సంస్థల గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం నిన్న సాయంత్రం 5 గంటలతో ముగిసింది. ప్రచార చివరి గంటల్లో అభ్యర్థులు ఇంటింటికి చేరి తమ మేనిఫెస్టోలు, అభివృద్ధి హామీలు, సంక్షేమ పథకాల వివరాలు తెలియజేశారు. వివిధ రాజకీయ పార్టీల మద్దతు అభ్యర్థులు పార్టీ చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ ఓటు అభ్యర్థించారు. ఇక ఓటర్ల తీర్పుకు సిద్ధమవుతున్న పోలింగ్ 11న జరగనుండగా, మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. ఈసారి గ్రామ సర్పంచ్ పగ్గాలు ఎవరిని వరించనున్నాయో ఆసక్తి నెలకొంది.

# బ్యాట్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా.

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా పరిష్కారం, గ్రామాభివృద్ధి తదితర సమస్యలను దృష్టి సాధించి సహకారంతో పూర్తిస్థాయిలో గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధి లక్ష్యంగా పని చేసే వ్యక్తిని గ్రామ ప్రజలు తమ ఓటు ద్వారా అశీర్వాదించాలని మండలంలోని హస్నాబాద్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ప్రేమల మోహన్ అన్నారు. ఈసందర్భం వారు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని, గ్రామస్థులు ఒక్క సారి ఆవకాశం కల్పించాలని కోరారు హస్నాబాద్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు అన్ని విధాలుగా మురికి కాల్వలు సీసీ రోడ్లు గ్రామానికి అవసరమైన పనులన్నీ పూర్తి చేసి అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని అంతేకాకుండా రోడ్లు, వీది దీపాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణం, మంచినీటి సమస్య తదితర సమస్యలను పరిష్కారం అయ్యాయని, గ్రామస్థులు పెద్దలు, ప్రజలందరు తమకు ఒక సారి ఆవకాశం కల్పించి మీ యొక్క అమూల్యమైన బ్యాట్ గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా అశీర్వాదించాలని గ్రామస్థులను కోరారు.

# చెట్ల పోతారం ప్రాథమిక పాఠశాలలో విజ్ఞాన మేళా

**జిన్నారం మేజర్ న్యూస్:**

గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఏఈటి పరిశ్రమ ఆధ్వర్యంలో నిర్వహించిన విజ్ఞానమేలాను జిన్నారం ఇన్చార్జి ఎంఈఓ విజయ్ కుమార్ తో కలిసి సంస్థ ప్రతినిధులు ఘనంగా ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో... విద్యార్థులు రూపొందించిన పలు ప్రాజెక్టుల ప్రయోగాలను పరిశీలించారు. అనంతరం ఇన్చార్జి ఎంఈఓ విజయ్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థుల మేధో వికాసాన్ని ప్రోత్సహించేందుకు పాఠశాలలో పరిశ్రమ ప్రతినిధులు ఇలాంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహించడం మంచి పరిణామన్నారు.ఇది విద్యాభివృద్ధికి మరింత దోహదం చేస్తుందన్నారు. మంచి కార్యక్రమాలకు సహకరిస్తున్న పరిశ్రమ ప్రతినిధులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పరిశ్రమ ప్రతినిధులు విద్యార్థులకు యూనిఫామ్స్, ఆట వస్తువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఈటి పరిశ్రమ ప్రతినిధులు స్వప్నిల్, సందీప్, ఒ ఒలీవర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

## పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## రామచంద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయం ప్రారంభం





**రామచంద్రాపురం మేజర్ న్యూస్**

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని.. వాటిని సద్వినియోగం చేసుకొని విజ్ఞానవంతులు కావాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన నూతన గ్రంథాలయాన్ని ఎమ్మెల్సీ అంజిరెడ్డి తో కలిసి మంగళవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశనుండే పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని.. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే ఈ అలవాటు ఎంతగానో ఉపకరిస్తుందని తెలిపారు. వినూత్న ఆలోచనలతో నూతన ఒరవడి సృష్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, పరమేష్ యాదవ్, ఐలేష్, కుమార్ గౌడ్, ప్రమోద్ గౌడ్, ఎంఈఓ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.




# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

## చిన్నచెల్మెడ కాంగ్రెస్ అభ్యర్థి రుద్ర గాయత్రి



**మునిపల్లి మేజర్ న్యూస్ :**

మండలంలోని చిన్నచెల్మెడ గ్రామంలో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నానని, తనను ఆశీర్వదించి ఆదరించి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని చిన్నచెల్మెడ కాంగ్రెస్ అభ్యర్థి రుద్ర గాయత్రి అన్నారు. రెండో విడత సర్పంచ్ ఎన్నికలో భాగంగా మండలంలోని చిన్నచెల్మెడ గ్రామంలో ఎన్నికల ప్రచారం జోరుగా చేస్తున్నారు. గ్రామంలో గ్రామ ప్రజలందరు అడుగడుగునా ఆదరిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. గ్రామ అభివృద్ధి ఇప్పటికీ నామమాత్రంగానే ఉందని, తాను సర్పంచిగా ఎన్నికైతే అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. గ్రామంలో ఇప్పటికీ తన డబ్బులతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అదే విధంగా తాగునీటి శుద్ధి, వీధిదీపాల మరమ్మతులు, కాలువల శుభ్రత, గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అందుకు తనను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

# సర్వే సంఖ్య 181 ప్రభుత్వ భూమి లో కబ్జాలకు పాల్పడిన వ్యక్తులపై కేసు నమోదు

**జిన్నారం మేజర్ న్యూస్:**



గడ్డపోతారం మున్సిపాలిటీ కాజిపల్లి సర్వే సంఖ్య 181 ప్రభుత్వ భూమి లో కబ్జాలకు పాల్పడిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు బొల్లారం సి ఐ ఎం.రవిందర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సి ఐ మాట్లాడుతూ జిన్నారం తహసీల్దార్ దేవదాస్ పిర్యాదు మేరకు ఖాజిపల్లి పరిధిలో గల ప్రభుత్వ సర్వే సంఖ్య 181 లో అక్రమంగా ప్రవేశించి నిర్మాణాలు చేపట్టిన జాజుల యాదయ్య, మల్లేష్, శ్రీను, మరి కొంతమంది వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి ఐ ఎం.రవిందర్ రెడ్డి తెలిపారు.

# ఉద్యమం నుంచి సాధన వైపు మలుపు తిప్పిన డిసెంబర్ 9....

## ప్రజల స్వరమే రాష్ట్ర హక్కుని నిరూపించిన రోజు..

## ప్రజల సంకల్పానికి కేంద్రం స్పందించిన చారిత్రాత్మక క్షణం...

**పటాన్ చేరు మేజర్ న్యూస్**



పటాన్ చేరు పట్టణంలోని హైబి బంగ్లా ఆవరణలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు,బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు పిలుపుమేరకు పటాన్ చేరు నియోజకవర్గ వ్యాప్తంగా విజయ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు పృథ్వీరాజ్ మాట్లాడుతూ... 2009 డిసెంబర్ 9న కేంద్ర తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనుకూలంగా కీలక ప్రకటన విడుదల చేసింది ఆనాడు అని అన్నారు. సుదీర్ఘంగా కొనసాగిన ప్రజా ఉద్యమం విద్యార్థుల పోరు ఉద్యోగుల ఆరాటం కేంద్రానికి స్పందింపజేసింది. ఉద్యమ చరిత్రలో కొత్త మలుపు తిరిగిన రోజుగా గుర్తించబడింది. తెలంగాణ రాష్ట్ర హక్కు ఆత్మగౌరవం కేంద్ర ప్రభుత్వ హామీతో బలమైన స్థానం సంపాదించుకుంది. ఉద్యమంలోని త్యాగాలను గుర్తించినట్లు భావించి ప్రజలు కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి స్వాగతం పలికారు. రాష్ట్ర సాధన యానంలో ఇది కీలకమైన టర్నింగ్ పాయింట్ గా చరిత్రలో నిలిచిపోయింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, తెల్లాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ సోమిరెడ్డి, మాజీ కార్పొరేటర్ తొండ అంజయ్య ,శ్రీధర్ చారి, మాణిక్ యాదవ్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం ఓటు వేదాం...

# గోవర్ధన్ రెడ్డిని గెలిపిదాం..!

**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**



1. రాయిపల్లి (డి) గ్రామ ప్రజలకు అన్నదమ్ముళ్ళు, అక్క చెల్లెళ్ళు, పెద్దలందరికి నమస్కారము. 2. బిఆర్ఎస్ పార్టీ నుండి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటి చేస్తున్న మీ గోవర్ధన్ రెడ్డి. 3. సొంత నిధులతో గ్రామాభివృద్ధి, భోరు, ప్రతి ఇంటికి తాగు నీరు. 4. తమ కుటుంబ సంపాదన నుండి 10శాతం ఖర్చు చేస్తా. 5. తాగు నీరు, భోర్లు, విద్యుత్ విదీ దీపాలు పాడైతే 24గంటల్లో బాగు చేస్తా. పాఠశాలను ఆదర్శ పాఠశాలగా మారుస్తా. 6. ప్రతి సంవత్సరం విడుదల అయ్యే నిధులు... ఖర్చు సమాచారం పంచాయతీ గోడపై అతికిస్తా. 7. ఊరు బాగు కోసం ఏం చేయాలన్న గ్రామస్థులతో కలిసి పని చేస్తా. 8. గ్రామంలో ఏ సమస్య వచ్చిన వెంటనే స్పందిస్తాను. సొంత నిధులు ఖర్చు చేస్తా. 9. మహిళ సంఘాల బలోపేతం. 10. యువతకు ఉపాధి అవకాశం. 11. వృద్ధులకు సంక్షేమం. 12. కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.

# ప్రజల ఆదరణతో ముందుకు ధనరాజ్

## అవకాశం ఇవ్వండి!! అభివృద్ధి చేసి చూపిస్తాను!!



న్యాల్కల్,సూర్య మేజర్ న్యూస్:-

గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో న్యాల్కల్ మండలంలోని వడ్డీ గ్రామం రాజకీయ వాతావరణంలో సందడి కొనసాగుతోంది. వడ్డీ గ్రామం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి బోజుగొండ ధనరాజ్ తన ప్రచారాన్ని "ప్రతి ఇంటా ప్రకారం" విధానంతో చేపట్టారు. ప్రతి ఇంటి బతుకు సమస్యలను తెలుసుకొని, ప్రజల ఆశీర్వాదంతో ముందుకు పోతున్నట్లు ధనరాజ్ తెలిపారు. ధనరాజ్ మాట్లాడుతూ, "గ్రామ అభివృద్ధే నా ప్రధాన లక్ష్యం. ప్రజల సమస్యలను పరిష్కరించడంలోనే నా కృషి కేంద్రీకృతం. తాగునీటి శుద్ధి, వీధిదీపాల మరమ్మతులు, మురికికాలువల శుభ్రత, మరియు గ్రామంలో నెలకొన్న అనేక సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తాను" అన్నారు. తాము చేసే ప్రతి ఇంటరాక్షన్ ద్వారా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వారి ఆశయాలను తన ప్రాధాన్యతలో ఉంచుతానని ధనరాజ్ హామీ ఇచ్చారు. "ప్రజల ప్రేమతోనే ఎన్నికల్లో విజయం సాధిస్తాను. దయచేసి నాకు అత్యధిక మెజార్టీతో గెలిపించండి" అని ఆయన విజ్ఞప్తి చేశారు. వడ్డీ గ్రామంలో ధనరాజ్ ప్రచారం ప్రజల హృదయాలను ద్రవింపజేస్తూ, గ్రామ అభివృద్ధి పథంలో ముందడుగు వేస్తుంది. ఎన్నికల సందర్భంగా గ్రామంలోని ప్రతి వీధి, ప్రతి ఇంటి వద్ద అభ్యర్థి ప్రత్యక్షంగా చేరుతూ, ప్రజల సమస్యలను వినడం కొనసాగుతున్నది.

# ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి సుజాత

**ఆవకాశం ఇవ్వండి... అభివృద్ధి చూడండి..!**

**యువతకు ఉపాధి... మహిళ సంఘాల బలోపేతం**

**కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థి బస్వపురం సుజాత**



జహీరాబాద్, మేజర్ న్యూస్ :

మండల పరిధిలోని కొత్తూర్ (బి) గ్రామంలో సర్పంచ్ ఎన్నికల వేడి రోజు రోజుకూ పెరుగుతోంది. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని గ్రామం మొత్తం ఎన్నికల సందడి తారస్థాయికి చేరగా కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థి బస్వపురం సుజాత జగన్మోహన్ ప్రచారంలో చురుకుదనం చూపుతున్నారు. ఇంటింటికి తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వేయాలని గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుంటున్నారు. "ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తాం" అనే నినాదంతో ప్రజల్లో మంచి స్పందనను సొంతం చేసుకుంటున్నారు. అభివృద్ధే ప్రధాన లక్ష్యం



తామెదుర్కొంటున్న గ్రామ సమస్యలను పరిష్కరించడం, కొత్తూర్ (బి) గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడమే తన లక్ష్యమని బస్వపురం సుజాత జగన్మోహన్ స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా సిసి రోడ్లు, త్రాగునీరు నిరంతర విద్యుత్ సరఫరా మహిళా సంఘాల బలోపేతం యువతకు ఉపాధి ఆవకాశాలు వృద్ధుల సంక్షేమం వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటామని తెలిపారు. ప్రజల్లో మంచి ఆదరణ గ్రామస్థులు చాలామంది ఆమె ప్రచారానికి పాజిటివ్‌గా స్పందిస్తున్నారు. "ఈసారి అభివృద్ధి చేయగలిగేది సుజాత జగన్మోహన్ మాత్రమే" అని కొందరు బహిరంగంగా మద్దతు ప్రకటిస్తున్నారు. ప్రచారం సమయంలో మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో కలిసి నినాదాలు చేస్తున్నారు. తమ కత్తెర గుర్తుకు ఓటు వేసి మార్పును అందించగల నాయకురాలిగా సుజాత జగన్మోహన్ పేరు స్పష్టంగా వినిపిస్తోంది. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ వార్డు మెంబర్లుగా పోటి చేస్తున్న సభ్యులు, గ్రామస్థులు, యువకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి బుర్జు జగదాంబ..

న్యాల్కల్,సూర్య మేజర్ న్యూస్:-



గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో న్యాల్కల్ మండలంలోని డప్పుర్ గ్రామం రాజకీయ వాతావరణంలో సందడి కొనసాగుతోంది. డప్పుర్ గ్రామం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి బుర్జు జగదాంబ తన ప్రచారాన్ని "ప్రతి ఇంటా ప్రకారం" విధానంతో చేపట్టారు. ప్రతి ఇంటి బతుకు సమస్యలను తెలుసుకొని, ప్రజల ఆశీర్వాదంతో ముందుకు పోతున్నట్లు జగదాంబ తెలిపారు. జగదాంబ మాట్లాడుతూ, "గ్రామ అభివృద్ధే నా ప్రధాన లక్ష్యం. ప్రజల సమస్యలను పరిష్కరించడంలోనే నా కృషి కేంద్రీకృతం. తాగునీటి శుద్ధి, వీధిదీపాల మరమ్మతులు, మురికికాలువల శుభ్రత, మరియు గ్రామంలో నెలకొన్న అనేక సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తాను" అన్నారు. తాము చేసే ప్రతి ఇంటరాక్షన్ ద్వారా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వారి ఆశయాలను తన ప్రాధాన్యతలో ఉంచుతానని బుర్జు జగదాంబ హామీ ఇచ్చారు. "ప్రజల ప్రేమతోనే ఎన్నికల్లో విజయం సాధిస్తాను. దయచేసి నాకు అత్యధిక మెజార్టీతో గెలిపించండి" అని ఆమెను విజ్ఞప్తి చేశారు. డప్పుర్ గ్రామంలో బుర్జు జగదాంబ ప్రచారం ప్రజల హృదయాలను ద్రవింపజేస్తూ, గ్రామ అభివృద్ధి పథంలో ముందడుగు వేస్తుంది. ఎన్నికల సందర్భంగా గ్రామంలోని ప్రతి వీధి, ప్రతి ఇంటి వద్ద అభ్యర్థి ప్రత్యక్షంగా చేరుతూ, ప్రజల సమస్యలను వినడం కొనసాగుతున్నది.



## పత్రాలు లేని నగదు పట్టివేత

మునిపల్లి మేజర్ న్యూస్ :

సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని బుదేరా చౌరస్తాలో ఎస్ఐ రాజేష్ నాయక్, ఎఫ్ఎస్‌టి (ఫ్లైయింగ్ స్క్వాడ్) ప్రదీప్ లు మంగళవారం వాహనాల తనిఖీ చేస్తుండగా మండలంలోని పెద్దలోడి గ్రామానికి చెందిన పెద్దగొల్ల దస్సయ్య అనే వ్యక్తి రూ.లక్ష నగదును కారులో తీసుకెళ్తుండగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నగదుకు సంబంధించి ఎలాంటి పత్రాలు లేకపోవడంతో వాటిని అధికారులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల వేళ పత్రాలు లేకుండా నగదు తీసుకెళ్తే చట్ట పరమైన చర్యలు తీసుకోవడంతో పాటు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని సూచించారు. ఈ తనిఖీలో అధికారులు, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సకాలంలో వేతనాలు చెల్లించాలి.



**వేతనాలు సమయానికి రాక తీవ్ర ఇబ్బంధులు.**

**ఇంచార్జ్ సూపర్డెంట్ డాక్టర్ చంద్రశేఖర్ కు వినతి..**

పటాన్ చెరు మేజర్ న్యూస్....

వేతనాలు సమయానికి రాక పోవటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్స్, సిబ్బంది వాపోయారు. సకాలంలో వేతనాలు చెల్లించాలంటు రాష్ట్ర వ్యాప్త సంతకాల సేకరణలో భాగంగా మంగళవారం పట్టణంలోని టంగుటూరి అంజయ్య స్మారక ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్స్, పారామెడికల్ సిబ్బంది మరియు కాంట్రాక్ట్ సిబ్బంది తమ నిరసనను తెలిపారు అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ప్రతి నెల సమయానికి రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. కుటుంబ అవసరాల నిమిత్తం లోన్లు తీసుకుని ఈఎంఐ లు కట్టలేక సతమతమవుతున్నమన్నారు. డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ ఏర్పాటు చేసి సకాలంలో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జ్ సూపర్డెంట్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మీరు ఎదుర్కొంటున్న ఇబ్బందులు దృష్టికి తీసుకురావడం జరిగిందని మీ సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ ప్రవీణ, డాక్టర్ వసుంధర, డాక్టర్ గిరిజ, డాక్టర్ హేమావతి, డాక్టర్ స్వాతి,మరియు నర్సింగ్ సూపర్ డెంట్ విజయ కుమారి, ఫార్మసిస్ట్ జయశ్రీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మీ మద్దతే నా బలం... అభివృద్ధి చేసి చూపిస్తా...

## బిజెపి సర్పంచ్ అభ్యర్థి యాదగిరి స్పష్టం...
## మంబాపూర్ మార్చేందుకు సిద్ధం... గెలిపిస్తే సమగ్ర అభివృద్ధి...
## ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి...



**గుమ్మడిదల మేజర్ న్యూస్**

గుమ్మడిదల మండలం మంబాపూర్, కానుకుంట బిజెపి సర్పంచి అభ్యర్థులు యాదగిరి, గోవర్ధన్ రెడ్డి లకు మద్దతుగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గోదావరి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదెల్లి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి తో కలిసి ప్రచారం నిర్వహించారు. మంబాపూర్, కానుకుంట గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ మీ అమూల్యమైన ఓటు బిజెపి అభ్యర్థి యాదగిరి, గోవర్ధన్ రెడ్డిలకు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్సీ అంజిరెడ్డి కోరారు. మంబాపూర్ బిజెపి అభ్యర్థి యాదగిరి మాట్లాడుతూ... సంవత్సరాలుగా తిష్ట వేసిన సమస్యలు పరిష్కారం చేస్తా, ఒక్కసారి ఆలోచించి మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. తీర్చని సమస్యలకు పూర్తి పరిష్కారం మంబాపూర్ అభ్యర్థి అభయపత్రం, మంబాపూర్ అభివృద్ధి దిశగా అడుగులు ప్రజలు గెలిపిస్తే మార్పు ఖాయం పక్కా అని అన్నారు. తాగునీరు రహదారులు లైటింగ్ డ్రైనేజ్ వంటి సమస్యలకు వెంటనే చర్యలు తీసుకుంటానని ఆయన వెల్లడించారు యువత మహిళలు రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్మణ్ అని ఆయన అన్నారు. బిజెపి పాలనలో గ్రామం మోడల్ పంచాయతీగా మారుతుందని నమ్మకం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల అవసరాలను ముందుగా గుర్తించి ప్రజలతో కలిసి పని చేయాలనే సంకల్పం అని ఆయన వెల్లడించారు.

# కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని
# సర్పంచ్ అభ్యర్థి పుర్రె తుల్జమ్మ హన్మంతు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మరొక్కసారి హస్నాబాద్ గ్రామ ప్రజలు దీవించి కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పుర్రె తుల్జమ్మ హన్మంతు కోరారు అందుబాటులో ఉండి గ్రామంలో ఉన్న సమస్యలన్నీ విడుతల వారిగా పరిష్కరించి అభివృద్ధి కోసం నిరం తరం కృషి చేస్తా అని తెలిపారు గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో గ్రామ ప్రజలు బిజీబిజీగా గడుపు తున్నారు పోటాపోటీగా నువ్వా నేనా అంటూ తమ గుర్తుకు ఓటు వేయాలంటు గడప గడపకు ఓటర్లను ఆకర్షిస్తున్నారు. మండలంలోని హస్నాబాద్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటిస్తున్న బిఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి పుర్రె తుల్జమ్మ హనుమంతు గ్రామంలో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. తమకు కేటాయించిన కత్తెర గుర్తుకు మరొక్కసారి గ్రామ ప్రజలు ఆశీర్వదించి కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు గ్రామంలో అన్ని విధాలుగా అభివృద్ధికి కృషి చేస్తా అని తెలిపారు వార్డు మెంబర్లుగా పోటీచేస్తున్న వారికి కేటాయించిన గుర్తులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# గ్రామ పంచాయతీ చీకూర్తి ఏకగ్రీవం..

## సర్పంచ్ గా రమేష్ యాదవ్.. వార్డు సభ్యులు సైతం ఏకగ్రీవం..

**న్యాల్కల్. సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని చీకూర్తి గ్రామం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ మేరకు గ్రామ పెద్దల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిగా బరిలో నిలిచిన మేత్ర రమేష్ యాదవ్ ను గ్రామస్తులంతా ఏకతాటిగా గ్రామ సర్పంచ్ తోపాటు వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన గ్రామ సర్పంచ్ మేత్రి రమేష్ యాదవ్, వార్డు సభ్యులు అశోక్, రుక్మిణి , పీరారెడ్డి, పుష్ప, తుకారాం , అంజమ్మ , పార్వతిలు ఎన్నికయ్యారు. అనంతరం నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ రమేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలంతా తలుచుకుంటే.. ఏదైనా సాధిస్తారనేదానికి ఇదే నిదర్శమని తెలిపారు. అందుకు గ్రామస్తులంతా ఏకతాటిగా కూర్చొని తనను ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. అందుకు మీకు ఎల్లప్పుడు రుణపడి ఉండి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఇందుకు మీ అందరి సహకారం అవసరమన్నారు. మీరు తోడుగా ఉండండి.. నేను అభివృద్ధికి బాటలు వేస్తానని గ్రామస్తులతో చెప్పారు. కాగా బీఆర్ఎస్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా భూంరెడ్డి నామినేషన్ దాఖలు చేసినప్పటికీగ్రామస్తుల కోరిక మేరకు ఆయన విత్ డ్రా చేసుకున్నాడు. దీంతో చీకూర్తి ఏకగ్రీవానికి ముహూర్తం కుదిరింది.



# లూసెంట్ డ్రగ్స్ పరిశ్రమలో స్వల్ప అగ్నిప్రమాదం

## గడ్డపోతారం పారిశ్రామిక వాడలో ఘటన




**జిన్నారం మేజర్ న్యూస్:**

గడ్డపోతారం పారిశ్రామికవాడలోనీ లూసెంట్ డ్రగ్స్ పరిశ్రమలో స్వల్ప అగ్ని ప్రమాదం స్థానికంగా కలకలం రేపింది. పారిశ్రామికవాడలోని లూసెంట్ పరిశ్రమలోనీ ఎంఈ ప్లాంట్ విభాగంలో మంగళవారం మధ్యాహ్నం అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. దీంతో అప్రమత్తమైన సిబ్బంది ఫైర్ సేఫ్టీ గ్యాస్ లతో మంటలను పూర్తిగా అదుపు చేశారు. వెంటనే సమాచారం అందుకున్న బొల్లారం ఎస్సై కృష్ణారెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. స్వల్ప అగ్ని ప్రమాదంతో ఎటువంటి నష్టం జరగకపోవడంతో పోలీసులు, పరిశ్రమ యజమాన్యం, కార్మికులు ఊపిరి పీల్చుకున్నారు.

# తెలంగాణ ప్రధాత సోనియా గాంధీ

## మాజీ మున్సిపాలిటీ కౌన్సిలర్ చిట్టిబాబు



**అందోల్ మేజర్ న్యూస్:**

సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా మంగళవారం జోగిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఎన్నో ఏళ్ల ఆకాంక్ష అయినటువంటి ప్రత్యేక రాష్ట్రాన్ని సోనియా గాంధీమనకు అందించారని, ఆమెను తెలంగాణ సమాజం మరువకూడదని ఆయన అన్నారు. ఒకవైపు కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతున్న తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ఏర్పాటుకు ఆనాడు సోనియా గాంధీ సాహెూ సోపేతమైన నిర్ణయం తీసుకొని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారాని అన్నారు. ఈ విషయాన్ని కెసిఆర్ కూడా నిండు సభలో ప్రకటించారని ఈ విషయాన్ని బిఆర్ఎస్ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. అనంతరం పట్టణంలో వ్యాపార వాణిజ్య హెూటల్స్ వద్ద ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసి సోనియాగాంధీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శరత్ బాబు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు చిట్యాల మధు, యాదయ్య, ఖాలేద్, మార్కెట్ డైరెక్టర్ అలీ, కాంగ్రెస్ నాయకులు గుర్రం కృష్ణ, గోహేర్ అలీ, అనిల్, భాస్కర్, అశోక్, అబ్బాస్ అలీ, అక్బర్ అలీ, నందు, వీరేష్, మురళి, సత్యం, చోటు ఖాన్, నజర్ ,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపాలన అధికారుల కమిటీ ఏర్పాటు మండల జీపీఓ ల అధ్యక్షులు మల్లన్న

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండల విఆర్వో వ్యవస్థ రద్దు అనంతరం వారి స్థానంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల వివిధ గ్రామాల క్లస్టర్ ల వారిగా పదవీ బాధ్యతలు చేపట్టిన గ్రామపాలన అధికారులు తమ సమస్యల పరిష్కారం కోసం,అందరూ ఏకతాటిపై ఉండాలనే ఉద్యేశంతో మంగళవారం నాడు రాయికోడ్ మండలంలోని గ్రామ పాలన అధికారులకమిటీ వేయడం జరిగింది,కమిటీ అధ్యక్షుడిగా కె.మల్లన్న,ఉపాధ్యక్షుడిగా ఎండీ.మోహినోద్దీన్,యం. సంజీవ్( ప్రధాన కార్యదర్శి),ఎన్.దశరథ్(కోశాధికారి),అస్రబీ(సహాయ కార్యదర్శి),కమిటీ సభ్యులుగా బి.విక్రమ్, పి.మొగులయ్య,ఎన్.పండరి తదితరులను ఎన్నుకున్నారు,ఈ సందర్భంగా తమ కమిటీ వివరాలను తహశీల్దార్ ఆశాజ్యోతి, నాయబ్ తహశీల్దార్ నరేష్ కు తెలియజేశారు.

# మరియంపూర్ సర్పంచ్ ఏకగ్రీవం..
## వార్డు సభ్యులు కూడా..

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**



సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం మరియంపూర్ గ్రామ సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవమైంది. స్థానిక ఎన్నికల సందర్భంగా సర్పంచ్ సహా 8 వార్డు సభ్యుల స్థానాలకు ఏకగ్రీవ తీర్మానాలతో గ్రామస్తులంతా ఎన్నుకున్నారు. గ్రామ సర్పంచ్ గా హెచ్. నాగేశ్వరి తోపాటు వార్డు సభ్యులైన వీర్‌శెట్టి, పింకీ, భీమన్న, చంద్రకళ, బస్వరాజ్, శ్వేత , బి మోహన్, ఏ. మోహన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ హెచ్.నాగేశ్వరి మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం వార్డు సభ్యులు పాలకవర్గ సహకారంతో ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. గ్రామాన్ని మండలంలోని ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా సర్పంచ్ అభ్యర్థి గా నామినేషన్ వేసి కములమ్మ తన నామినేషన్ ను విత్ డ్రా చేసుకోవడంతో ఈ ఏకగ్రీవం అనివార్యమైంది. దీంతో కములమ్మను సైతం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్‌లో ఉన్నానో లేదో నాకు తెలియదు

## మాజీ ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీలో తాను సభ్యుడిగానే ఉన్నానో లేక సస్పెండ్ అయ్యానో ఇప్పటికీ స్పష్టతలేదని మాజీ ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ తనను సస్పెండ్ చేసిందనే వార్తలు సోషల్ మీడియా, గ్రామాల్లో ప్రచారమవుతున్నాయిగానీ, పార్టీ నేతలైన జగ్గారెడ్డి గాని, మండల పార్టీ కార్యాలయం గానీ ఎలాంటి ఉత్తరం లేదా ఫోన్ సందేశం పంపలేదని తెలిపారు. మంగళవారం కొండాపూర్ మండలం మల్కాపూర్ లో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి సదాకుల కుమార్ ప్రచారంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ "కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు పూర్తయ్యే వరకు నేను ప్రశ్నిస్తూనే ఉంటాను. అభివృద్ధి కోసం అడిగితే సస్పెన్షన్ అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇది మల్కాపూర్ గ్రామాభివృద్ధిని అడ్డుకునే కుట్ర" అని విమర్శించారు. తన సస్పెన్షన్ విషయమై అనవసరమైన వదంతులు వ్యాప్తి చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. "నిజంగా కాంగ్రెస్ నన్ను సస్పెండ్ చేస్తే పార్టీ అధికారికంగా చెప్పాలి. నేను కాంగ్రెస్‌లో ఉన్నానో లేదో చెప్పాల్సింది కాంగ్రెస్ పార్టీ. ప్రజలకు నేను ఏమి చెప్పాలో నాకు తెలియని పరిస్థితి" అని వెల్లడించారు. మల్కాపూర్ గ్రామ అభివృద్ధికి స్వతంత్ర అభ్యర్థి కుమార్ ను గెలిపించేందుకు తాను మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. "ప్రజల అభివృద్ధే నా ధ్యేయంబీ పార్టీలు వచ్చిపోయేవి కానీ గ్రామానికి చేయాల్సిన సేవ శాశ్వతం" అని విజయభాస్కర్ రెడ్డి స్పష్టం చేశారు.

# ధర్మపూర్ గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి జోరు

**రాయికోడ్,సూర్య మేజర్ న్యూస్**



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండలంలోని ధర్మాపూర్ గ్రామంలో టిఆర్ఎస్ జోరు ఈసందర్భంగా టిఆర్ఎస్ అభ్యర్థి మున్నూరు బిందు దిగంబర్ మాట్లాడుతూ తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ సహకారంతో మరియు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో గ్రామంలో చేసిన అభివృద్ధి పనులే సర్పంచ్ ఎన్నికల్లో తనను గెలిపిస్తాయన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడస్తున్నా.. ప్రజలకు ఇచ్చిన హామీ లు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. అందుకు తనను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాల తీర్చిదిద్దుతానన్నారు. అందుకు బీఆర్ఎస్ తరుపున తాను పోటీలో ఉన్నానని, తనకు మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# గ్రామపాలన అధికారుల కమిటీ ఏర్పాటు మండల జీపీఓల అధ్యక్షులు మల్లన్న

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండల విఆర్వో వ్యవస్థ రద్దు అనంతరం వారి స్థానంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల వివిధ గ్రామాల క్లస్టర్ ల వారిగా పదవీ బాధ్యతలు చేపట్టిన గ్రామపాలన అధికారులు తమ సమస్యల పరిష్కారం కోసం,అందరూ ఏకతాటిపై ఉండాలనే ఉద్యేశంతో మంగళవారం నాడు రాయికోడ్ మండలంలోని గ్రామ పాలన అధికారుల కమిటీ వేయడం జరిగింది,కమిటీ అధ్యక్షుడిగా కె.మల్లన్న,ఉపాధ్యక్షుడిగా ఎండీ.మోహినోద్దీన్,యం.సంజీవ్( ప్రధాన కార్యదర్శి),కమిటీ సభ్యులుగా బి.విక్రమ్,పి.మొగులయ్య,ఎన్.పండరి తదితరులను ఎన్నుకున్నారు,ఈ సందర్భంగా తమ కమిటీ వివరాలను తహశీల్దార్ ఆశాజ్యోతి, నాయబ్ తహశీల్దార్ నరేష్ కు తెలియజేశారు.

# రుక్మాపూర్ కు రుణపడి ఉంటా..

**ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సంతోషకరం**

**ఏకగ్రీవంగా ఎన్నికై గ్రామ సర్పంచ్ గా పవార్ సురేష్ నాయక్**

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

రుక్మాపూర్ గ్రామాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన గ్రామస్తులందరికి రుణపడి ఉంటానని ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నికైన పవార్ సురేష్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా మూడో విడత సర్పంచ్ ఎన్నికల సందర్భంగా సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలంలోని రుక్మాపూర్ గ్రామం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ మేరకు గ్రామానికి సంబంధించి ఎవరూ కూడా నామినేషన్లు దాఖలు చేయకపోవడంతో ఈ గ్రామ పంచాయతీ ఏకగ్రీవమైంది. దీంతో గ్రామ నూతన సర్పంచ్ గా పవార్ సురేష్ నాయక్, వార్డ్ మెంబర్స్ శివాజీ, లక్ష్మి, జయమ్మ, దాముల నాయక్ , బాలరాజు, చౌహన్ బుజ్జి బాయ్ శివాజీ , జవర్ సింగ్ తో పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ పవార్ మాట్లాడుతూ గ్రామస్తులంతా తనపై నమ్మకంతో ఎవరూ నామినేషన్లు దాఖలు చేయకపోవడం సంతోషకరమన్నారు.

# జోగిపేట ఆసుపత్రి 11 మంది వైద్యులకు షోకాజ్ నోటీసులు



## కలెక్టర్ ఆకస్మిక తనిఖీలో అసంతృప్తి

## సెల్ ఫోన్ లో గైరాజరు పట్టికను ఫొటో తీసిన కలెక్టర్

**అందోల్ మేజర్ న్యూస్:**

జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో విధులకు హాజారుకానీ వైద్యులపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కలెక్టర్ జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసారు. కలెక్టర్ వెళ్లి పరిశీలించగా కేవలం ఇద్దరు మాత్రమే డాక్టర్లు విధుల్లో ఆగ్రహ%శీ% వ్యక్తం చేశారు. అటెండెన్స్ రిజిష్టర్‌ను పరిశీలించి సెల్ ఫోన్ లో ఫోటో తీశారు. ఆసుపత్రిలో 20 మంది వరకు డాక్టర్లు ఉంటే మిగతా వాళ్లంతా ఏమైనట్లు అని ఆర్ఎంఓ అశోక్‌ను ప్రశ్నించగా ఏదో కారణాలు చెప్పి తప్పించుకనే ప్రయత్నం చేయగా ఆయనపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆసుపత్రి సూపరిండెంట్ కూడా విధులకు రాకుంటే ఆసుపత్రి పరిస్థితి ఏమిటని కలెక్టర్ అన్నారు. ఆర్డీఓ పాండు, ఇంచార్జి తహసీల్దారు మధుకర్‌రెడ్డిలు ఆమె వెంట ఉన్నారు. అక్కడే ఉన్న రోగులు సైతం ఆసుపత్రి వైద్యులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసారు. ఆసుపత్రిలో ఒకరుంటే మరొకరు ఉండరని, ప్రతి రోజు ఇదే పరిస్థితి అంటూ చెప్పారు. దూర ప్రాంతాల నుంచి వస్తే డాక్టర్లు లేకపోవడంతో అందుబాటులో ఉండే వారితో చూపించుకొని వెళుతున్నామన్నారు. ఆ ఆసుపత్రి పరిస్థితి ఎప్పుడు మారుతుందో అంటూ రోగులు అమె దృష్టికి తీసుకువచ్చారు. అటెండెన్స్ రిజిష్టర్‌ను ఫోటో తీసుకున్న కలెక్టర్ ఆసుపత్రిలోని రిజిష్టర్‌లో వైద్యులంతా హాజరుకాకపోవడంతో రిజిష్టర్‌ను తన స్వంత సెల్‌ఫోన్‌తో ఫోటో తీసుకున్నారు. విధులకు హజరుకాని డాక్టర్లకు గైర్హాజరు వేసారు. మంత్రి నియోజకవర్గంలోని ఆసుపత్రి పనితీరు ఇలా ఉండడంతో కలెక్టర్ అసంతృప్తితో వెనుదిరిగారు. ఎవరెవరు విధుల్లో ఉన్నారు? ఎవరు విధులకు గైర్హాజరయ్యారో వివరాలు తీసుకోవడం విశేషం. డాక్టర్లు మధ్యాహ్నం 12 గంటలకే వెళ్లిపోతున్నారన్న విషయాన్ని స్థానికులు కలెక్టర్‌కు తెలియజేసారు. ఇదిలా ఉండగా వెంటనే ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తు... గైరాజరైన 11మంది వైద్యులపై షోకాజు నోటిలో జారీ చేయాలని వైద్య ఆరోగ్య శాఖకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.



# ఆడపిల్లలకు రక్షణగా షీ టీం, భరోసా

## – శ్రీ చైతన్య టెక్నో స్కూల్ రెండవ బ్రాంచ్, మహబూబాబాద్ నందు షీ టీం భరోసా ఏహెచ్‌టియు అవగాహన కార్యక్రమం




మహబూబాబాద్ డిసెంబర్ 09మేజర్ న్యూస్(సూర్య) ఆడపిల్లలకు షీ టీం ,భరోసా టీమ్ లు రక్షణగా ఉంటుందని షీ టీం ఎస్ఐ సునంద, భరోసా ఎస్ఐ ఝాన్సీ అన్నారు.మంగళవారంజిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఆదేశాల టౌన్ పిఎస్ పరిధిలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ రెండవ బ్రాంచ్ లలో షీ టీం, భరోసా, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఆధ్వర్యంలో షీ టీం ,భరోసా సంయుక్తంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా తెలియని వ్యక్తులతో పరిచయాలు పెంచుకోకూడదని, తద్వారా నీ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదన్నారు.చదువు మీద దృష్టి పెట్టాలని,చెడు ఆలోచనలకు తావివ్వకూడదని అన్నారు. అపరిచితుల ఫోన్ కాల్స్‌కి వ్యక్తిగత వివరాలు ఇవ్వకూడదని,వేధింపులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. విద్యార్థినిల భద్రతే షీ టీం లక్ష్యమని,మహిళలు ఎక్కువగా తెలిసిన వ్యక్తుల నుండే వేధింపులకు గురవుతున్నారని, అలాంటి సందర్భాల్లో ఎలాంటి భయం లేకుండా షీ టీంను సంప్రదించాలని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు.ఫిర్యాదుల కోసం సంప్రదించాల్సిన నంబర్లు:అత్యవసర నంబర్: 100, షీ టీం వాట్సాప్ నెంబర్ : 8712656935 సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ: 1930,విద్యార్థినిలు టి సేఫ్ యాప్‌ను ఉపయోగించడం ద్వారా ప్రయాణాన్ని సురక్షితంగా చేసుకోవచ్చని, సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేసి సైబర్ నేరాల బారిన పడకూడదని సూచించారు.ఒకవేళ సైబర్ నేరాల బారిన పడిన అధైర్య పడకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్1930 ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ అవగాహన, పోక్సో చట్టం, మహిళా, బాలల రక్షణ చట్టాలు గురించి కొన్ని కొన్ని నిజ సంఘటనలను ఉదాహరణల ద్వారా విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ (ఈదుల పుసపల్లి రోడ్డు) బ్రాంచ్ హెడ్మాస్టర్ భార్గవి రెడ్డి, అధ్యాపక సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు,షీ టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, అరుణ, పార్వతి, రమేష్,ఎహెచ్ టివియు సిబ్బంది సుప్రజ, భరోసా సిబ్బంది జోష్ణ పాల్గొన్నారు.



# గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవు





తరిగొప్పుల డిసెంబర్ 9 మేజర్ న్యూస్ సూర్య : గుడుంబా తయారు చేస్తే ఏంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎక్సైజ్ ఎస్సై సైదులు అన్నారు తరిగొప్పుల మండలంలోని బొత్తల బర్రె గ్రామ శివారులో వ్యవసాయ క్షేత్రాలలో మంగళవారం రోజున తనిఖీలు నిర్వహించగా 100 లీడర్ల బెల్లం పానకాన్ని గుర్తించి ధ్వంసం చేశారు మండలంలో ఎవరైనా గుడుంబా తయారుచేసిన, దానికి సంబంధించిన ముడి సరుకులు విక్రయించిన, గుడుంబారు తయారుచేసి అమ్మిన రవాణా చేసిన అట్టివారిపైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సుధా మాధవి నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో ఎగిరేది గులాబీ జెండానే

- హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- ఓటు అడిగే హక్కు బిఆర్ఎస్ కే ఉంది
- ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు వంద శాతం గెలుపు ఖాయం
- మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్
- కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్ లో పలువురి చేరిక



దంతాలపల్లి, డిసెంబర్ 9 మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక ఎన్నికల్లో ఎగిరేది గులాబీ జెండాయేనని మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ అన్నారు. మంగళవారం మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కొరకు ముమ్మర ప్రచారం చేపట్టారు. దంతాలపల్లి – వీరబోయిన కిషోర్ కుమార్,గున్నెపల్లి – పొన్నాల ప్రణవి, కుమ్మరికుంట్ల – దుబ్బాకుల సునీత వెంకన్న ,రేపోని – గూడెల్లి హరిహారి ,రామానుజపురం – మల్లం లింగన్న, వేములపల్లి – నవిల ప్రవీణ్,నిదానపురం – పూజారి రేణుక,దుబ్బతండ – గూగులోతు వెంకన్న ల గెలుపు కోరుతూ ఆయా అభ్యర్థుల గుర్తు చూపిస్తూ గ్రామాల్లో భారీ ర్యాలీ తీసి ప్రచార సమావేశాల్లో మాట్లాడుతూ కాంగ్రెస్ బాకీ కార్డును ఇంటింటికి అందించి ఆ పార్టీ వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతుందని మండిపడ్డారు.రైతుబంధు ఇవ్వలేదు,రైతు రుణమాఫీ చేయలేదు,రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని,నిరుద్యోగ భృతి ఇస్తామని ఇవ్వలేదు,మహిళలకు ఇరువై ఐదు వందలు ఇవ్వలేదు, 6 గ్యారంటీల హామీలను అమలు చేయలేదని దుయ్యబట్టారు. ఓటు అడిగే హక్కు బిఆర్ఎస్ కే ఉందని అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని అన్నారు. ప్రతి గ్రామానికి తారు రోడ్డు,తాగునీటి వసతి కల్పించామని అన్నారు.రాష్ట్ర ప్రజల సొమ్మును కాంగ్రెస్ ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు పంచడమే పనిగా పెట్టుకుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ వద్ద డబ్బుంటే బిఆర్ఎస్ వెంట జనం ఉన్నారని వారే కాంగ్రెస్కు బుద్ధి చెప్తారన్నారు. స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు వంద శాతం గెలుపొందడం ఖాయం అన్నారు. ఆపత్కాలంలో పార్టీలోకి వచ్చిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు.దంతాలపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి రెడ్యానాయక్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ధర్మారపు వేణు,మాజీ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ ఒలాద్రి మల్లారెడ్డి,సామాజిక విద్యావేత్త సేను రాజేష్,నాగిరెడ్డి వెంకటరెడ్డి, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు చిల్ల రామకృష్ణ,తండా రాములు,మద్దిరాల వీరస్వామి,పాక ధర్మయ్య,గుండె రామనర్సయ్య, యాకయ్య, జనార్దన్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





# బీటెక్ చదివి రాజకీయాల్లోకి ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ అభ్యర్థి అమరేశ్వరి శివమణి



**ఝరాసంగం మేజర్ న్యూస్.**

ఝరా సంఘం మండలంలోని జీర్లపల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల వేడి రోజురోజుకూ పెరుగుతోంది. గ్రామం మొత్తం ఎన్నికల సందడి తారస్థాయికి చేరగా, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అమరేశ్వరి శివమణి ప్రచారంలో చురుకుదనం చూపుతున్నారు. బీటెక్ చదివి ప్రజాసేవ రంగంలోకి వచ్చిన ఆమె, ఇంటింటికి తిరుగుతూ గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుంటున్నారు. "ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తాం" అనే నినాదంతో ప్రజల్లో మంచి స్పందనను సొంతం చేసుకుంటున్నారు. అభివృద్ధే ప్రధాన లక్ష్యం తామెదుర్కొంటున్న గ్రామ సమస్యలను పరిష్కరించడం, జీర్లపల్లిని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడమే తన లక్ష్యమని అమరేశ్వరి శివమణి స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా పక్కా రహదారులు శుద్ధి చేసిన త్రాగునీరు నిరంతర విద్యుత్ సరఫరా మహిళా సంఘాల బలోపేతంయువతకు ఉపాధి అవకాశాలు వృద్ధుల సంక్షేమం వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటామని తెలిపారు.ప్రజల్లో మంచి ఆదరణ గ్రామస్థులు చాలామంది ఆమె ప్రచారానికి పాజిటివ్‌గా స్పందిస్తున్నారు."ఈసారి అభివృద్ధి చేయగలిగేది అమరేశ్వరి శివమణి మాత్రమే" అని కొందరు బహిరంగంగా మద్దతు ప్రకటిస్తున్నారు. ప్రచారం సమయంలో మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో కలిసి నినాదాలు చేస్తున్నారు. ఎన్నికల్లో ముందంజలోనే బీఆర్ఎస్ పార్టీ అధికార బలం, గ్రామంలో ఆమెకు ఉన్న ప్రజాదరణ కలిసి ప్రచారానికి మరింత ఊపు ఇస్తున్నాయి. ప్రత్యర్థులతో పోలిస్తే ప్రస్తుతం శివమణి ముందంజలో ఉందని స్థానికుల అభిప్రాయం.జీర్లపల్లి ప్రజలు మార్పు కోసం ఎదురు చూస్తున్న సమయంలో, ఆ మార్పును అందించగల నాయకురాలిగా అమరేశ్వరి శివమణి పేరు వినిపిస్తోంది. రాబోయే రోజుల్లో ప్రచారం మరింత వేగం అందుకోవడంతో ఓటర్లు తుది నిర్ణయం ఎలా తీసుకుంటారో చూడాలి.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణను పారదర్శకంగా నిర్వహించాలి

## – పీవో, ఏపీవోలకు శిక్షణ కార్యక్రమంలో ఆర్డీవో జయ చంద్రారెడ్డి



**తూప్రాన్ మేజర్ న్యూస్ :**

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా చేపట్టే దిశగా ప్రిసైడింగ్ ఆఫీసర్లు మరియు అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు సమగ్ర శిక్షణ కార్యక్రమాన్ని డిప్యూటీ డిస్ట్రిక్ట్ ఎన్నికల అధికారి మరియు ఆర్.డి.ఓ తూప్రాన్ జయ చంద్రా రెడ్డి మంగళవారం తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం లో ఆర్.డి.ఓ జయ చంద్రా రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో పోలింగ్ ప్రారంభానికి ముందు చేపట్టాల్సిన ఏర్పాట్లు, పోలింగ్ స్టేషన్‌లో అవసరమైన సామగ్రి, ఏజెంట్ల పర్యవేక్షణ, ఓటర్ల నిర్వహణ, మరియు పోలింగ్ సమయంలో ఎదురయ్యే వివిధ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ప్రత్యేకంగా బ్యాలెట్ బాక్స్ వినియోగం, సీల్స్ అమరిక, పోలింగ్ ప్రారంభానికి ముందు డెమో ఓటు ప్రక్రియ, పోలింగ్ ముగిసిన తరువాత బాక్స్‌ను సురక్షితంగా హ్యాండింగ్ ఓవర్ చేసే విధానంపై స్పష్టమైన సూచనలు ఇచ్చారు. అలాగే బ్యాలెట్ పేపర్ల రకాలు, వాటి సీరియల్ నంబర్ల తనిఖీ, ఓటర్లకు బ్యాలెట్ జారీ విధానం, తప్పుగా ముద్రించిన లేదా చెల్లని బ్యాలెట్ పేపర్ల నిర్వహణ విధానాలపై పూర్తి అవగాహన కల్పించారు. పోలింగ్ స్టేషన్‌లో అనుసరించాల్సిన ప్రవర్తనా నియమాలు, ప్రాధాన్యత ఓటింగ్, సీక్రసీ ఆఫ్ ఓటింగ్ పాటించాల్సిన నిబంధనలు, మరియు పోలీసు–ఎన్నికల బృందాలతో సమన్వయం వంటి అంశాలను కూడా వివరించారు. కౌంటింగ్ ప్రక్రియ, చెల్లుబాటు అయ్యే మరియు చెల్లని బ్యాలెట్ల గుర్తింపు, ట్యాలీ షీట్ల తయారీ, అలాగే అభ్యర్థుల వారీగా ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితాలను ప్రకటించే విధానం పై కూడా సమగ్రంగా వివరించారు . కౌంటింగ్ పూర్తయ్యిన తర్వాత రిటర్నింగ్ ఆఫీసర్ సమక్షంలో ఫైనల్ ట్యాలీని ధృవీకరించి, విజేత అభ్యర్థికి అధికారికంగా ఫలిత ప్రకటన మరియు ధృవపత్రం జారీ చేసే విధానం గురించి వివరంగా సూచనలు అందించారు. పీవో లు, ఏపీవోల బాధ్యతలు, రికార్డుల నింపే విధానం, మరియు ఫారాల నిర్వహణ గురించి ప్రత్యేక శ్రద్ధ చూపించారు. చివరగా, రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలింగ్ బృందం అత్యంత జాగ్రత్తతో, పని చేయాలని అధికారులకు సూచించారు.

# ఆశీర్వదించండి.. అందరికి తోడుంటా..

### సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి జ్యోతి లక్ష్మి ప్రవీణ్



**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

సర్పంచ్ ఎన్నికలు వచ్చాయి.. గ్రామం అభివృద్ధి చెందాలంటే మీ ఆశీర్వదం తప్పని సరిగా, అందుకు ఆశీర్వదించండి.. అందరికి ఎల్లవేళలా తోడు, నీడగా ఉంటానని న్యాల్కల్ గ్రామ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి జ్యోతి లక్ష్మి ప్రవీణ్ అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా మండల కేంద్రమైన న్యాల్కల్ బీఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా జ్యోతి లక్ష్మి ప్రవీణ్ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా గ్రామం అభివృద్ధికి నోచుకోలేదని, అందుకు గ్రామం అభివృద్ధి చెందాలంటే అది తనతోనే సాధ్యమవుతుందన్నారు. గ్రామం అభివృద్ధి ఎలా ఉంటుందో చేసిచూపించాలంటే గ్రామస్తులంతా తనకు కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలుపించాలని ఆమె కోరారు.

# ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు

### ఆర్ఐ జై ప్రకాష్ నారాయణ

**జిన్నారం మేజర్ న్యూస్:**

విలువైన ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదని జిన్నారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయప్రకాష్ నారాయణ హెచ్చరించారు. మంగళవారం గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని కాజీపల్లి సర్వే సంఖ్య 181లో కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములను కబ్జాకు గురవుతున్నాయని గ్రామస్తుల ఫిర్యాదుల మేరకు రెవెన్యూ యంత్రాంగం స్పందించింది. తాసిల్దార్ దేవదాస్ ఆదేశాల మేరకు ఆర్ఐ జయప్రకాష్ నారాయణ పోలీసు సిబ్బందితో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుంచి రక్షించారు. అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాలను జెసిబి తో కూల్చివేతలు చేశారు. అనంతరం ఆర్ఐ మాట్లాడుతూ... ప్రభుత్వ భూముల జోలికి వస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నిబంధనలకు లోబడి నడుచుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్సై కృష్ణారెడ్డి, రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది దామోదర్ , గ్రామస్తులు

# అశీర్వాదించండి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా.




### సర్పంచ్ అభ్యర్థి జంగం లక్ష్మి నింగయ్య

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కోడూర్ గ్రామ పంచాయతీ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా పరిష్కారం, గ్రామాభివృద్ధి తదితర సమస్యలను దృష్టి సాధించి ప్రజల సహకారంతో గ్రామంలో ఉన్న సమస్యలు విడతల వారిగా పరిష్కరించి అభివృద్ధి లక్ష్యంగా పని చేసే వ్యక్తిని గ్రామ ప్రజలు తమ ఓటు ద్వారా అశీర్వాదించాలని సర్పంచ్ అభ్యర్థి జంగం గారి లక్ష్మి నింగయ్య అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని, గ్రామస్థులు ఒక్క సారి ఆవకాశం కల్పించాలని కోరారు కోడూర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు అన్ని విధాలుగా మురికి కాల్వలు సీసీ రోడ్లు గ్రామానికి అవసరమైన పనులన్నీ పూర్తి చేసి అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని అంతేకాకుండా రోడ్లు, వీధి దీపాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణం, మంచినీటి సమస్య తదితర సమస్యలను పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు గ్రామస్థులు పెద్దలు, ప్రజలందరు తమకు ఒక సారి ఆవకాశం కల్పించి మీ యొక్క అమూల్యమైన ఉంగరం గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా అశీర్వాదించాలని గ్రామస్థులను కోరారు.

# అక్రమ మద్యం పట్టుకున్న ఫ్లయింగ్ స్క్వాడ్ టీం

**రేగోడు మేజర్ న్యూస్:**

బైక్ పై అక్రమ మద్యాన్ని తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్నట్లు ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యురాలు స్థానిక గీర్దవార్ విజయలక్ష్మి తెలిపారు. మంగళవారం రేగోడు మండలం మర్పల్లి సమీపంలో అక్రమంగా తరలిస్తున్న మద్యం 58 క్వాటర్లు,15 బీర్లు మండలంలోని ప్యారారం గ్రామానికి చెందిన మచ్చేందర్ వద్ద స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు గిర్ధవార్ విజయలక్ష్మి తెలిపారు.టీం సిబ్బంది ఏఎస్సై శంకర్ తదితరులు పాల్గొన్నారు.

